ఘనంగా ఉప్పల్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఉప్పల్, నవంబర్ 27: ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నాచారంలోని ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు, నేతలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారితో కలిసి మొక్కలు నాటారు. కార్యకర్తలు, నాయకులు కలిసి ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్‌పార్టీ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్‌శేఖర్, బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, శిరీషా సోమశేఖర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, ఏఎస్‌రావునగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి, బేతాల బాలరాజు, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, తదితరులు

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్: కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి తినిపిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

మల్లాపూర్: ఎమ్మెల్యే బండారిని గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



మల్లాపూర్: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు సురేందర్‌రావు, మహేష్‌గౌడ్, జంపాల్‌రెడ్డి, రాజు, అరుణ్‌కుమార్

ఎమ్మెల్యే బండారికి శుభాకాంక్షల వెల్లువ

ఉప్పల్: ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తన జన్మదినం సందర్భంగా బుధవారం బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట: సీఎం సహాయనిధిని పేదలు, నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేటకు చెందిన కే.శ్యామలకు మంజూరైన రూ.60 వేల చెక్కును లబ్ధిదారులకు మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్‌యాదవ్, వెంకట్‌రెడ్డిలతో కలిసి అందజేశారు.

ఫెన్సింగ్ పనులు పరిశీలన

మల్లాపూర్, నవంబర్ 27 : మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్‌లోని జీహెచ్ఎంసీ మైదానంలో జరుగుతున్న చైన్ లింక్ ఫెన్సింగ్ పనులను బుధవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పరిశీంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్వీ శివకుమార్, ప్రవీణ్, దయాకర్‌రెడ్డి, ఎస్వీ శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, నర్సింగ్, వెంకట్‌రెడ్డి, కుమార్‌యాదవ్, పాల్గొన్నారు.

నాలాపై స్లాబ్ నిర్మాణ పనులు ఆపాలి

సర్దార్‌పటేల్ నగర్ కాలనీవాసులతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి,నవంబర్27: డివిజన్ పరిధిలోని సర్దార్‌పటేల్ కాలనీలోని నాలాపై స్లాబ్‌ను విస్తరించడంతో నాలా పొంగి మురుగు నీరు ఇండ్ల లోని వస్తుందని, వెంటనే నిర్మాణపనులను ఆపాలని మాజీ కార్పొరేటర్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు.దీంతో బుధవారం ఆయన నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ నాలాపై స్లాబ్ నిర్మాణపనులు ఆపాలని అన్నారు. సర్కిల్ డీసీ రాజుతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, కమల్, శ్రీకాంత్, జాకబ్, శ్రీధర్‌రెడ్డి, విశ్వనాథం, విజయ్, సైఫ్, ఇర్ఫాన్, అనిత, ఏమీనా, సూర్యమణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తక పఠనం అవసరం

కీసర, నవంబర్ 27: మహాత్మాజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల బాలనగర్, సనత్‌నగర్, ఓల్డ్ కలెక్టరేట్ పాఠశాలల ప్రాంగణంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ వెంకటయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజినల్ కో ఆర్డినేటర్ ఆధిత్యవర్మ, ఎస్సైలు వెంకటేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ టి. మహాలక్ష్మి, లైబ్రేరియన్ ఈ. నాగలక్ష్మి, శ్వేత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన

ఆన్‌లైన్ నమోదులో..
పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు

ఆన్‌లైన్‌లో సర్వే వివరాల నమోదు ప్రక్రయను తనిఖీ చేస్తున్న కలెక్టర్ గౌతమ్ పొట్రు

- ఎన్యూమరేట్లరు, సూపర్‌వైజర్లే బాధ్యత వహించాలి
- కలెక్టర్ గౌతమ్ హెచ్చరిక
- ఇద్దరు ఎన్యూమరేట్ల సస్పెండ్‌కు కలెక్టర్ ఆదేశం
- ఆన్‌లైన్‌లో సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించిన గౌతమ్ పొట్రు

మేడ్చల్, నవంబరు 27: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నమోదులో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని 'ఆన్‌లైన్ నమోదు పూర్తి గాఎన్యూమరేటర్లు,సూపర్‌వైజర్లదే బాధ్యత అని జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు హెచ్చరించారు. బుధవారం మేడ్చల్ మున్సిపాలిటీలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఇంటింటి సర్వే వివరాల ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేటర్లది కేవలం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం వరకే బాధ్యత అని, ఎలాంటి తప్పుడు జరిగిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్యూమరేట్లరు పక్కన ఉన్నప్పుడే ఆపరేటర్లు సర్వే వివరాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమయం వృథా కాకుండా ఎన్యూమరేట్లర్లు,ఆపరేటర్లు ఒకే సమయంలో భోజనం చేయాలని సూచించారు.సూపర్‌వైజర్లు ఎన్యూమరేట్లర్లు,ఆపరేటర్లపనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. కలెక్టర్ కళాశాలను సందర్శించిన సమయంలో ఆపరేటర్ పక్కన అందుబాటులో ఇద్దరు ఎన్యూమరేట్లర్లు లేనట్టు గుర్తించారు. వెంటనే ఆ ఇద్దరిని సస్పెండ్ చేయాలని ఆయన ఆదేశించారు.

ఏటీసీ పనులు పరిశీలన

మేడ్చల్ ఐటీఐ కళాశాలలో నిర్మిస్తున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్(ఏటీసీ) నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ గౌతమ్ పొట్రు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని చీఫ్ ఇంజినీర్‌ను ఆదేశించారు. ఫ్లోరింగ్, సీడింగ్, ఎలక్ట్రిక్ వర్క్స్, విండోస్, పార్టీషన్ వంటి నిర్మాణ పనులు పూర్తవ్వడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో 6ట్రేడింగ్ విభాగాలకు గాను గదులను నిర్మించి, మిషనరీ స్థాపించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ఎలివేషన్, స్లాబ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో చీఫ్ఇంజినీర్ శ్యాంసుందర్, తహసీల్దారు శైలజ, మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి, ఎంపీడీవో సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, నవంబర్ 27: విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రామంతాపూర్ ఏఈ తెలిపారు. రామంతాపూర్ సెక్షన్ పరిధిలోని ప్రగతినగర్, ఇందిరానగర్, నెహ్రూనగర్, ఎండోమెంట్‌కాలనీ, నేతాజీనగర్, గోఖలేనగర్, ఓల్డ్ రామంతాపూర్, వెంకట్‌రెడ్డినగర్, మధురానగర్ ప్రాంతా ల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదన్నారు. అదేవిధంగా పీఎస్‌కాలనీ, అయ్యప్పటెంపుల్, వివేక్‌నగర్, శ్రీనివసపురం, ఆర్టీసీకాలనీ, రాంశంకర్‌నగర్, పాలిటెక్నిక్ కళాశాల, దూరదర్శన్ క్వాటర్స్, మధురానగర్ ప్రాం తాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

తాత ఫీడర్ పరిధిలో ..

కీసర: అంకిరెడ్డిపల్లిలోని తాత ఫీడర్ 11కేవీ తాత ఫీడర్ పరిధిలో ఈనెల 28వ తేదీ గురువారం ఉదయం 11నుంచి సాయంత్రం 4.30గంటల వరకు అంకిరెడ్డిపల్లి గ్రామం, వాయుపురి కాలనీ, తాత హాస్పిటల్, వేణుగోపాల్ మెటల్స్ హెటీసర్వీసు, అంకిరెడ్డిపల్లి చౌరస్తాలో విద్యుత్‌ను నిలిపివేస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

ఘనంగా రుక్మిణి పాండురంగ స్వామి కల్యాణం



కల్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి దంపతులు

కల్యాణోత్సవంలో పాల్గొన్న మహిళలు

ఘట్‌కేసర్,నవబంర్27: పోచారం మున్సిపాలిటీ కొర్రెముల గ్రామంలోని రుక్మిణి పాండురగ స్వామి ఆలయంలో బుధవారం కల్యాణం కన్నుల పండుగా జరిగింది. ఈ కల్యాణ కార్యక్రమానికి చైర్మన్ బి.కొండల్ రెడ్డి శైలజ దంపతులు హాజరైన స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాల అందజేసి,అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కవిత, వెంకటేశ్‌గౌడ్,విశ్వనాథం, సత్యనారాయణ,మహేంద్రచారి,విశ్వేంద్రచారి,నరేష్ శ్రీకాంత్,అమర్,సతీష్, వాసుదేవ శర్మ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం

ప్రొఫెసర్ చిర్ర స్వాతి

ఘట్‌కేసర్,నవంబర్27: పోచారం మున్సిపాలిటీలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల హెచ్‌అండ్‌ఎస్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ చిర్ర స్వాతికి హైదరాబాద్‌లోని డీమ్డ్ యూ నివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ సీవీ కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు.ఆమె బయోలాజికల్ స్క్రీనింగ్‌పై కెమిస్ట్రీ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ ఎం. రవీందర్ పర్యవేక్షణలో పరిశోధన చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ స్వాతిని కళాశాల యాజమాన్యం అధ్యాపకులు అభినందించారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా...?

బోడుప్పల్, నవంబర్27: బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిచ్లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని 1వ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ హెచ్చరించారు. చెంగిచర్ల బొల్లిగూడెం ప్రధాన రహదారిలో ఉన్న విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న స్కూల్ వాతావరణాన్ని దెబ్బ తీస్తూ నిర్మిస్తున్న అక్రమనిర్మాణాలపై కార్పొరేటర్ జంగయ్యయాదవ్ బుధవారం కమిషనర్ రామలింగంకు బుధవారం ఫిర్యాదు చేశారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 27: ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొ. జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే పీజీ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ కోర్సు పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ తెలిపారు. ఈ కోర్సు మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుంతో వచ్చే నెల 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ ల 30 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వివిధ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. బీసీఏ (సీబీసీఎస్), బీ ఫార్మసీ (పీసీఐ) ఏడో సెమిస్టర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. వాటిని వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

30న చీర్యాల్‌లో మహాపడిపూజ

కీసర, నవంబర్ 27:మండల పరిధి చీర్యాల్ మల్లన్నగుడి సమీపంలో తత్వమసీ సేవ ఆధ్వర్యంలో ఈనెల 30న 18 పడులతో భారీ మహాపడి పూజ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజకు విచ్చేసే అయ్యప్ప భక్తులతో పాటు సివిల్ భక్తులకు కూడా అల్పాహారం ఉంటుందన్నారు. అందుకు అయ్యప్పలందరు అధిక సంఖ్యలో విచ్చేయాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర: కీసర గ్రామానికి చెందిన మొరుగు చంద్రయ్య ఇటీవల మృతిచెందాడు. కీసరకు చెందిన గుర్రం మల్లారెడ్డి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ గుర్రం శ్రీధర్‌రెడ్డి తన అనుచరుల ద్వారా వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 27 : కేపీహెచ్‌బీ కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో ఎస్‌టీపీ ప్లాంట్‌కు అనుసంధానంగా నిర్మిస్తున్న ట్రంక్ సీవరేజ్ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, జలమండలి జీఎం ప్రభాకర్‌రావులు పరిశీలించారు.

బీదర్, గుల్బర్గా గ్యాంగ్‌స్టర్లతో జాగ్రత్తగా ఉండాలి

అంతరాష్ట్ర ముఠా సభ్యుల (ఫైల్)

శామీర్‌పేట,నవంబర్27: బీదర్, గుల్బర్గా గ్యాంగ్‌స్టర్లతో వ్యాపారస్తులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని శామీర్‌పేట పోలీస్ శ్రీనాథ్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. బీదర్, గుల్బర్గాలోని గ్యాంగ్‌స్టర్లు ముఠా సభ్యులు వెచ్చటి దుప్పట్లు అమ్మేవారిగా నటిస్తూ చౌకైన వస్తువులను విక్రయించే పేరుతో స్థానిక కాలనీల్లో ఇండ్లు, షాపులు మొదలైన వాటిలో రెక్కీ నిర్వహిస్తారన్నారు. అవకాశం కోసం వెతుకుతారని ఇండ్లల్లోకి ప్రవేశించి దోచుకుంటారని ప్రజలు, వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఎల్లారెడ్డిగూడలో కార్తీక వనభోజనాలు

కాప్రా, నవంబర్ 27: కాప్రాడివిజన్ ఎల్లారెడ్డిగూడలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మాలధారణ ధరించిన అయ్యప్పస్వాములు బుధవారం కార్తీకవనభోజనాలు నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడ అయ్యప్ప భక్త బృందం సభ్యులు స్థానిక శ్రీప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఉసిరి చెట్ల కింద వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో బైరి భాస్కర్‌గౌడ్ స్వామి, భిక్షపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.



వనభోజనాలు చేస్తున్న అయ్యప్పస్వాములు

పీటీసీలో ఆరోగ్య శిబిరం

మేడ్చల్ రూరల్, నవంబర్ 27: ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులను సక్రమంగా నిర్వహించగలుగుతామని, అందుకు ప్రతి పోలీస్ విధిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి కండ్లకోయ శివారులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో పోలీసులు, వారి కుటుంబ సభ్యుల కోసం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును బుధవారం నిర్వహించారు. ఈ క్యాంపును ప్రారంభించిన డీసీపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు చేయించాలని సూచించారు. ఐదు రోజుల పాటు ఈ క్యాంపును నిర్వహిస్తారని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రమీల, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు